ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

విశాలాంధ్ర - మంగళగిరి: గత 4 రోజుల నుంచి నీళ్లు రావడం లేదని కిట్కో గృహాల వద్ద మహిళలు ఖాళీ బిందెలతో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. మంగళగిరి మొత్తం నీళ్లు వస్తున్నా టిడ్కో గృహాలకు మాత్రం తాగునీరు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 రోజులు సక్రమంగా నీరు వస్తే మరో 4 రోజులు నీరు రావడం లేదని మహిళలని విమర్శించారు. పేదలు ఉండే టిడ్కోగృహాల నీళ్ల సమస్యను అధికారులు, ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని వాపోయారు. నీటి సమస్య రానివ్వమని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఆర్కే ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా నీటి సరఫరాను ఆపేస్తున్నారు. నీళ్ల కోసం రోజు వారి పనులను కూడా మానుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించిసమస్యను పరిష్కరించాలన్నారు.

వస్త్ర ఉత్పత్తిదారులందరూ మద్దతు ఇవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి: చేనేత వస్త్ర ఉత్పత్తిదారులందరూ వైసీపీ తరఫున మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి చేనేతవర్గానికి చెందిన వారికి సీటు కేటాయించడం జరిగిందని వస్త్ర ఉత్పత్తిదారులందరూ మద్దతు పలకాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. ఆదివారం మిద్దె సెంటర్లో గల అంకమాస్ ప్లాజాలో జరిగిన చేనేత వస్త్ర ఉత్పత్తిదారుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మంగళగిరి అసెంబ్లీ సీట్ను చేనేత వర్గానికి చెందిన మహిళలకు కేటాయించడం జరిగిందని రాజకీయాలకు అతీతంగా గెలిపించుకోవాలని మురుగుడు కోరారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు జగన్మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలను మంగళగిరి నియోజకవర్గంలో చేయడం జరిగిందన్నారు. ఇక్కడనుండి చేనేత వర్గానికి చెందిన నేతను అసెంబ్లీకి ఎన్నుకోవాలని కోరారు. సమావేశంలో కంద్రుశివ నాగేంద్రరావు, మునగాల మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణం 19వ వార్డు వీవర్స్ కాలనీకి చెందిన కనపర్తి అబ్రహం ఆదివారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారంతో అర్బన్ సీఐ పి. భాస్కర్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది వెళ్లి అబ్రహాంను అదుపులోకి తీసుకొని అతను వద్ద 8 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనపరుచుకున్నారు. కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని సీఐ పీ. భాస్కర్ మీడియాకు తెలిపారు.

లోకేష్ సహకారంతో క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో తాడేపల్లి పట్టణంలోని సంజీవని హాస్పటల్ నందు రెండవ రోజు అత్యుత్తమ వైద్యుల పర్యవేక్షణలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ నేతృత్వంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో 233 మంది క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు చేయించుకున్నారు. శనివారం, ఆదివారం నిర్వహించిన శిబిరాలలో మొత్తం 489 మందికి పాప్‌స్మెర్, మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, ఎక్స్-రే వంటి పరీక్షలు చేశారు. రూ.5 వేలు విలువ చేసే నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించి, క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. అలాగే అన్ని మండలాల్లో క్యాన్సర్ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్లు శరత్ కుమార్, సులోచన రాణి, స్వర్ణ కుమారి, సునీల్ పారామెడికల్ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

సిద్ధం సభకు వేలాదిగా తరలివెళ్ళిన జనం

విశాలాంధ్ర-తెనాలి : ఆదివారం అద్దంకి నియోజకవర్గం, మేదరమెట్లలో జరుగుతున్న సిద్ధం సభకు తెనాలి నుండి 150 బస్సులలో వేలాదిగా జనం తరలివెళ్ళారు. తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పార్టీ జెండాను ఊపి బస్సులను ప్రారంభించి, తానే స్వయంగా బస్సు నడిపారు. సిద్ధం సభకు ప్రజలు తమంతట తాము ప్రయాణమై రావడంతో తప్పనిసరి పరిస్థితిలో బస్సులను ఎక్కువగా పెట్టవలసిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. తెనాలి పట్టణంలో వైసీపీ అభ్యర్థిని గెలిపించాలంటూ నినాదాలు చేస్తూ పెద్ద ర్యాలి నిర్వహించారు.

రాష్ట్ర భవిష్యత్ టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణం 21వ వార్డులో ఆదివారం టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తనయ నాగసాయి వై.దీప్తి ఆ పార్టీ నాయకులతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తన తండ్రి ధూళిపాళ్ల అభ్యర్థిత్వాన్ని గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.

ఉత్సాహంగా మురసం కవి సమ్మేళనం

విశాలాంధ్ర-గుంటూరు : ముస్లిం రచయితల సంఘం(మురసం) అధ్వర్యంలో పవిత్ర మాసం రంజాన్‌కు స్వాగతం పలుకుతూ ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. స్థానిక అహ్మద్‌నగర్‌లోని జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు కేఎంఏ సుభాన్ మాట్లాడుతూ రంజాన్ విశిష్టతను, సమాజానికి ముస్లిం కవులు, రచయితలు చేయవలసిన సేవలను తెలియజేశారు. ఖురాన్ అవతరించిన ఈ మాసంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. మురసం రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ హకీమ్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో కవులు, రచయితలు తమ కవిత్వాన్ని ప్రజల వరకు చేరవేయాలన్నారు. ఈ మాసంలో ప్రతి జిల్లాలో కవి సమ్మేళనాలు నిర్వహిస్తామని తెలిపారు. మురసం రాష్ట్ర కార్యదర్శి ఖాదర్ భాషా, మీడియా కార్యదర్శి సుభాని, మహిళా కార్యదర్శి ఖుర్షీద్ బేగం, ట్రెజరర్ బషీర్ గర్తపురి, సభ్యులు అల్లావలి, రజాక్, మీర్జా అమీర్ తదితరులు తమ కవితలను చదివి వినిపించారు.

సిద్ధం సభకు తరలివెళ్ళిన నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర-తాడికొండ : మెదరమెట్ల సిద్ధం మహాసభకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. నాలుగో విడత జరుగుతున్న సిద్ధం మహా సభను జయ ప్రదం చేయాలని ఇప్పటికే వైసీపీ అధిష్టానం పిలుపునిచ్చింది. గ్రామాలలోకి ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు వచ్చాయి. ఆయా పంచాయతీలు, జనాభాను బట్టి బస్సులను సమకూర్చారు. తాడికొండ నియోజకవర్గంలో 70 బస్సులు ఏర్పాటు చేసినట్లు సమాచారం, 15 వేల మందికి తగ్గకుండా జన సమీకరణం చేశారు. నాయకులు, కార్యకర్తలకు ఉచితంగా భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. కొన్నిచోట్ల ఆయా గ్రామ నాయకులు సైతం వ్యక్తిగతంగా భోజనం ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలు వాహనాలలో నాయకులు, కార్యకర్తలు సిద్ధం మహాసభకు తరలివెళ్లారు.

13న సీపీఐ సమావేశాన్ని జయప్రదం చేయండి

- జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా జనరల్ బాడీ సమావేశం ఉదయం 10 గంటలకు గుంటూరు, కొత్తపేట మల్లయ్య లింగం భవన్‌లో జరుగుతుందని జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ చెప్పారు. ఆదివారం తెనాలి గాంధీనగర్ సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరులో జరగ నున్న సమావేశానికి జిల్లాలో అన్ని నియోజక వర్గాల పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన, రైతు, మహిళా, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. అజయ్ కుమార్ మాట్లా డుతూ 13వ తేదీ జరుగు సమావేశం చాలా ప్రాముఖ్య తను వహిస్తుందన్నారు. బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేయడమేనన్నారు. రాష్ట్రానికి అన్నివిధాలా ద్రోహం చేసిన బీజేపీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేసిందని ఆ పార్టీని కూడా ఎన్నికల్లో ఓడించి తీరాలని చెప్పారు. పార్టీ భవిష్యత్ నిర్మాణాన్ని గురించి అనుసరించాల్సిన విధానాల గురించి 13న జరిగే సమావేశం నిర్ణయిస్తుందని సభకు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. ప్రజలను మోసగించే మోదీకి ఆయన బలపరిచే పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరిం చారు. సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు పరచూరి వెంకటేశ్వరరావు, పట్టణ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరి కిరణ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ పాల్గొన్నారు.

14న ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి

కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు దేశవ్యాప్త పిలుపు

విశాలాంధ్ర - గుంటూరు : ఈనెల 14వ తేదీ చలో ఢిల్లీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు దేశవ్యాప్త పిలుపు ఇవ్వడం జరిగింది. ఆదివారం గుంటూరు జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాలు బ్రాడీపేటలోని పియల్‌రావు భవన్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కిసాన్ ఫెడరేషన్ నాయకులు కాలువ శ్రీధర్‌రావు అధ్యక్షత వహించగా ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏఐటీయూ జిల్లా కార్యదర్శి కూరపాటి కోటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, ఏరువాక రైతు కూలీ సంఘం నాయకులు పాటిబండ్ల కోటేశ్వరరావు, వివిధ కార్మిక, రైతు సంఘాల నాయకులు ఉప్పాల సత్యనారాయణ, రవి తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. 540 రైతు సంఘాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడం కొరకు రకరకాల పద్ధతిలో కుట్ర చేస్తుందన్నారు. ఐక్య కార్యాచరణతో ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమం నడుస్తుందన్నారు. ఒక ఈనెల 14వ తేదీ చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఢిల్లీలోనే రామల లీలా మైదానంలో లక్షలాది మందితో పెద్ద బహిరంగ సభ జరగనున్నదని దీనికి మద్దతుగా దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రంలో జిల్లా కేంద్రాల్లో నరేంద్ర మోడీ గద్దె దిగాలని కనీస మద్దతు ధరల చట్టంచేయాలని, కార్మికుల నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని, ఈ మధ్య జరిగిన కాల్పుల్లో ఒక రైతు మరణించిన నేపథ్యంలో ఆ రైతుకు కోటి రూ. ఎక్స్‌గ్రేషియా, ఈ ఉద్యమంలో సుమారు 200 ట్రాక్టర్లో ధ్వంసం చేయటం జరిగింది. ట్రాక్టర్లకు మరమ్మత్తులు ఖర్చులు బరాయించాలని, ఉద్యమ ంలో పాల్గొన్న రైతులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని, ఉపాధి హామీ పథకంకు బడ్జెట్ పెంచాలన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిగా కొనసాగిస్తూ, భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ మధ్యకాలంలో దుగ్గిరాలో తగలబడిన కోల్డ్ స్టోరేజ్ లో దగ్ధం అయిన పసుపు రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలన్నారు. తదితర డిమాండ్లతో గ్రామాల్లో ప్రచారం చేయాలని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న పార్టీలన్నింటిని ఓడించే విధంగా ప్రచారం చేయాలని సమావేశంలో తీర్మానించారు.

బాలికా విద్యకు నాంది పలికిన సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర-పెదనందిపాడు : దేశంలో బాలికా విద్యకు బీజం వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు. ఆనాటి సమాజంలోని అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆదివారం శాఖా గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిని, ఎస్టీయూ నాయకులు గేరా మోహనరావు తదిత రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గేరా మోహనరావు మాట్లా డుతూ మహిళల హక్కులే, మానవ హక్కులని నినదించి, మహిళల విద్యాభివృద్ధి, హక్కుల కోసం నిరంతరం పోరాడిన తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కొనియా దారు. ఆమె జీవితాన్ని నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని మహిళా సాధికా రత కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టి.రాజబాబు, ఎస్.సునీల్, జి.మంజుల, శివయ్య, రామారావు, ఆనందరావు పాల్గొన్నారు.

సిద్ధం సభతో వైసీపీ 175కి 175 సీట్లు ఖాయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని మేదరమెట్లలో ఆదివారం జరిగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'సిద్ధం 4వ సభ'కు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 34వ డివిజన్ కార్పొరేటర్ బూసి రాజలత ఆధ్వర్యంలో 7 బస్సుల్లో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. కార్పొరేటర్ బూసి రాజులత జెండా ఊపారు. కార్పొరేటర్ బూసి రాజులత మాట్లాడుతూ మేదరమెట్లలో జరిగే సిద్ధం సభతో రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. సిద్ధం సభకు జగనన్న సైన్యంలా కుటుంబంలా తరలి వెళ్లేందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అతి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 175కి 175 సీట్లు గెలిపించుకునే దిశగా తామంతా కలిసి విశేష కృషి చేస్తామన్నారు. రాష్ట్రం లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలందరూ జగనన్నతోనే ఉన్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో 34వ డివిజన్ నాయకులు కొప్పుల శ్రీనివాసరావు, దర్శి రమణ, మిద్దె సురేష్, హుస్సేన్ సా, భాష, ఉమర్, నూరుల్లా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మంగళగిరి నుంచి సిద్ధం సభకు తరలివెళ్ళిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయం వద్ద నుంచి భారీ సంఖ్యలో మేదరమెట్ల సిద్ధం బహిరంగ సభకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా బస్సులలో ఆదివారం బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మురుగుడు లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

విశిష్ట సేవలు అందించిన 10 మంది మహిళలకు సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక తాలూకా సెంటర్లో ఉన్న పెన్షనర్స్ అసోసియే షన్ హాల్ నందు ఆదివారం మానవత మహిళోత్సవ్ కార్యక్రమం జరిగింది. సీనియర్ సివిల్ జడ్జ్, సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి టి. లీలావతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆమె హక్కుల సాధన దిశగా మహిళల్లో చైతన్యం నింపారు. ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ రీజినల్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ భువనగిరి శ్రీకృష్ణవేణి మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. మానవత ప్రెసిడెంట్ పి. విమల కుమారి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన 10 మంది మహిళలను ఘనంగా సత్కరించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న వివిధ కార్యక్రమాలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ్ రెడ్డి, ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, మహిళా విభాగ అధ్యక్షులు విజయలక్ష్మి, బి ఎన్ మిత్ర, డాక్టర్ కల్పన, కార్యదర్శి వర్రె సుబ్రహ్మణ్యం, కోశాధికారి టీవీ సాయిరాం, మానవత సభ్యులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు నరకం చూపించిన సిద్ధం సభ: ఆళ్ళ హరి

విశాలాంధ్ర-గుంటూరు : బాపట్ల జిల్లా మేదరమెట్లలో వైసీపీ తలపెట్టిన సిద్ధం బహిరంగ సభ ప్రయాణికులకు నరకం చూపించిందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్టాండులో బస్సులు దొరక్క ప్రయాణికులు పడుతున్న కష్టాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆదివారం సిద్ధం సభకు పల్లెవెలుగుతో పాటూ ప్రైవేట్ బస్సులనూ వేలాదిగా తరలించటంతో బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మూడురోజులు పాటూ వరుస సెలవులు రావటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు తిరుగు ప్రయాణంలో నానా అగచాట్లు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల సభలకి మాత్రం ఒక్క బస్సుని కూడా ఇవ్వటానికి ఒప్పుకోని ఆర్టీసీ అధికార పార్టీకి మాత్రం జీ హుజూర్ అంటూ మొత్తం బస్సులను కేటాయించడం దుర్మార్గమన్నారు. ఆర్టీసీ సంస్థ వైసీపీ జేబు సంస్థగా మారిందని విమర్శించారు. సభకు రావటానికి జనాలు సిద్ధంగా లేకపోయినా పది మందికి ఒక బస్సుని కేటాయించి తోలారన్నారు. ప్రజల కష్టాలను తీర్చాల్సిన వారే సమస్యల్ని సృష్టిస్తే ప్రజలు ఇంకెవరికి చెప్పుకోవాలని మండిపడ్డారు. ఇంతా చేసినా సిద్ధం జనాలు లేక వెలవెలపోయిందని ఆళ్ళ హరి దుయ్యబట్టారు.

అగ్రిగోల్డ్ బాధితులకు మద్దతుగా నేడు బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు : అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న ఉదయం 10:30 గంటలకు స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి ఎన్టీఆర్ బస్టాండ్, ఓల్డ్ క్లబ్ రోడ్డు, నాజ్ సెంటర్ మీదుగా లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పాల్గొంటారన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదిన ఉదయం 10.30 గంటలకు గుంటూరులో జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు సీఆర్ నగర్ కార్యదర్శుల సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాక ముందు ఆరు నెలల్లో బాధితులకు పూర్తి న్యాయం చేస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి ఆ హామీని విస్మరించారన్నారు. చివరి బాధితునికి చివరి రూపాయి వచ్చే వరకు వారికి అండగా సీపీఐ నిలబెడుతుందని అన్నారు. అగ్రి గోల్డ్ బాధితులకు కూడా ఓట్లు ఉన్నాయని, వారికి తగిన న్యాయం జరుగని పక్షంలో రానున్న ఎన్నికలలో తమ ఓటుతో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవా నాయక్, సుభాష్ చంద్రబోస్, మేరీ, మస్తాన్, శ్రీను, బాబు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు గొంతుకలా ఉంటా : డా॥ పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజా సమస్యలకు గొంతుకలా పార్లమెంట్ వేదికగా ప్రశ్నిస్తాను. శ్రమ శక్తికి నిర్వచనమైన కార్మిక లోకాన్ని చులకనగా చూడకూడదని ఈ ప్రభుత్వానికి తెలిసి రావాలి. సిస్టమ్, వ్యక్తుల బలహీనతలను ఆసరా చేసుకుని ఈ ప్రభుత్వం వేధిస్తోందని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారా జోషి సభా అధ్యక్షతన ఆదివారం జరిగిన ట్రేడ్ యూనియన్ నాయకులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో డా.పెమ్మసాని పాల్గొన్నారు. తాము 'ప్రజా శంఖారావం' ప్రచారంలో భాగంగా ప్రతీ గడపకు కూడా వెళ్తున్నామని, 30గజాల ఇళ్ళల్లో ఆరుగురు జీవిస్తుండటం చూసి చలించిపోయామ న్నారు. ఈ సమస్యలపై ఇతర సంపన్నులు సైతం ఆలోచించాలన్నారు. పేదరికం నిర్మూలనకు తన వంతు కృషి చేస్తానన్నారు. టీఎన్ టీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంటుపల్లి శేషగిరిరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం వచ్చిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఇసుక తదితర సమస్యలపై దృష్టి పెట్టాలని తెలిపారు. జనసేన నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేశ్ కుమార్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మదమంచి శ్రీనివాసరావు, ఆళ్ల హరి తదితరులు పాల్గొన్నారు.

కాపు జాగృతి కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాక గ్రామ కమిటీ ప్రమాణ స్వీకారం కాపు జేఏసీ నాయకులు జొన్న రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. పెనుమాక నూతన కాపు జాగృతి కమిటీ సభ్యుల చేత చందు జనార్ధన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం 25 శాతానికిపైగా ఉన్న కాపులకు చట్టసభలలో అవకాశం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరడం జరిగిందని తెలిపారు. రాజకీయాలకతీతంగా పల్లె పల్లెలో కాపులు అందరూ సమైక్యంగా కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని గ్రామ కమిటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జర్నలిస్టుతో పాటు 30 సంవత్సరాలుగా సామాజిక అంశాలపై పోరాడుతూనే ఉన్నానని, కాపు సోదరులు, కుటుంబ సభ్యులు విచ్ఛిన్నమైపోయారని వారందరిని ఒక తాటి మీదకు తీసుకురావడమే కాపు జాగృతి లక్ష్యమని అన్నారు. జొన్న రాజేష్ మాట్లాడుతూ ఉండవల్లి సెంటర్‌లో పది సంవత్సరాల క్రితం తొలగించిన రంగా విగ్రహాన్ని అక్కడే ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కూడా ఎంపిక చేశామన్నారు. త్వరలో కాంస్య విగ్రహం నెలకొల్పుతామని అన్నారు. అది కాపు జాగృతి ఉండవల్లి కమిటీ విజయమని అన్నారు. పెనుమాక గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోటిపల్లి తిరుమల రావు, సెక్రెటరీ పోలిశెట్టి నరసింహరావు, కోశాధికారి ముప్పెర ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి చెక్కా నాని, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా పోలిశెట్టి వాసు, ముప్పెర శేషు, చెక్కా సతీష్, ఈమని సురేష్, తోటకూర ప్రభాకర్, ముప్పెర కృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు అల్లుడు సాంబశివరావు, కొండిశెట్టి రాజేంద్ర, రాష్ట్ర చిరంజీవి యువత కోశాధికారి అమిరిశెట్టి వెంకటేశ్వరరావు, ఉండవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పోలు ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి దాసరి దుర్గా మల్లేశ్వరరావు, గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శిరీషకు 'మానవత మహిళోత్సవ్' పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు తాలూకా సెంటర్ ప్రాంగణంలో ఉన్న పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో 'మానవత మహిళోత్సవ్' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమా జంలో మహిళల ప్రముఖ పాత్రను గౌరవిస్తూ వారి సేవలకు గుర్తింపుగా మాన వత స్వచ్ఛంధ సేవా సంస్థ పలు రంగాలలో సేవలు అందించిన మహిళ లను మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరిం చారు. వినికిడి లోపం ఉన్న వారికి పలు దఫాలుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి అవసరమైన మందులను అందిస్తున్న ప్రముఖ వైద్య నిపుణురాలు, ఆంధ్రప్రదేశ్ ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్ట్ అసోసియేషన్ ఫౌండర్, స్నేహిల్ స్పీచ్ అండ్ హియరింగ్ రీహాబిలిటేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఆడియాలజిస్ట్ డాక్టర్ ఆర్.శిరీషను మానవత స్వచ్ఛంధ సేవా సమితి వారు మానవత మహిళో త్సవ్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ చిన్న పిల్లలను మొబైల్స్ దూరంగా ఉంచాలని, దాని వలన వెలువడుతున్న రేడియోషన్ కారణంగా అనేక రుగ్మతలకు గురౌతున్నారని అన్నారు. మహిళా దినోత్సవం నాడు నాకు ఈ పురస్కారం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సరికొత్త అధ్యాయాలు సిద్ధం సభలు

- ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చంద్రబాబుకు కుళ్ళు, కుతంత్రాలు తప్ప ఒక విధానం కానీ..ఒక సిద్ధాంతం కానీ ఉండదని ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి విమర్శించారు. ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలన్నీ కూడా కేవలం వైఎస్ జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకోవాలన్న దురాలోచనతోనే మూకుమ్మడిగా దుష్ట పన్నాగాలతో ముప్పేట దాడులు చేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. అయితే అశేష ప్రజల విశేష ఆదరాభిమానాలతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముందు వారి ఆటలు సాగవని హితవుపలికారు. అద్దంకి నియోజ కవర్గం, మేదరమెట్లలో జరిగే జగనన్న సిద్ధం మహాసభలో పాల్గొనేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య నాయకత్వంలో గుంటూరు నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలలో వేలాదిగా విద్యార్థులు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయం నుంచి ఆదివారం భారీగా బయలుదేరిన వాహనాలకు అప్పిరెడ్డి జెండా ఊపారు. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సరికొత్త అధ్యాయా లుగా జగనన్న సిద్ధం సభలను అభివర్ణించారు. కులం, మతం, ప్రాంతం, వయసులతో నిమిత్తం లేకుండా అన్నివర్గాల ప్రజలతో పాటు ముఖ్యంగా ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే ప్రజాతంత్రవాదులు సైతం సిద్ధం సభల్లో భాగస్వా మ్యమైన వాతావరణం సర్వత్రా కనిపిస్తున్నారు. పార్టీ మ్యాని ఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి పేదల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తెచ్చిన వైఎస్ జగన్ వంటి నాయకుడు ప్రపంచంలోనే మరొకరు లేరని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ బత్తుల దేవానంద్, విద్యార్థి విభాగం నేతలు విఠల్, వినోద్, గంటి, బాజీ, జగదీష్, రవి, పార్టీ నేతలు నూనె ఉమా మహేశ్వరరెడ్డి, షేక్ రబ్బాని, పరసా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల వ్యథల కథల కన్నీటి దర్పణం 'మట్టి బండి' పుస్తకం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రకృతి అనుకూలించక, నకిలీ విత్తనాలు, పురుగు మందులు, గిట్టుబాటు ధరలు లేక అన్ని రకాలుగా దోపిడీకి గురి అవుతున్న రైతు వ్యథల కథల కన్నీటి దర్పణం 'మట్టి బండి' పుస్తకమని ప్రముఖ విద్యా సాహితీవేత్త డాక్టర్ నలేశ్వరం శంకరం అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీ పద్మావతి కళ్యాణ మండపంలో ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ మూడవ ముద్రణ 'మట్టి బండి' పుస్తకం ఆవిష్కరణ సభ ఆదివారం నిర్వహించారు. పుస్తకాన్ని గుళ్ళపల్లి సుబ్బారావు ఆవిష్కరించగా సభకు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. అరసం జాతీయ కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, అమరావతి సాహిత్య మిత్రులు కన్వీనర్ పింగళి భాగ్యలక్ష్మి, డాక్టర్ జక్కంపూడి సీతారామారావులు పుస్తకాన్ని సమీక్షించారు. చిట్టినేని కోటేశ్వరరావు సభకు స్వాగతం పలకగా ఆలయ కమిటీ అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య దీప ప్రజ్వలన గావించారు. ఏనుగు సుబ్రహ్మణ్యం నాయుడు, పలువురు సాహితీవేత్తలు, సాహిత్యా భిమానులు, రచయితలు, కవులు పాల్గొన్నారు.

షుగర్ వ్యాధి చికిత్సలో భీష్మపితామహుడు పద్మశ్రీ డాక్టర్ శేషయ్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : షుగర్ వ్యాధి చికిత్సలో భీష్మపితామహుడుగా దేశంలో వైద్యులందరూ డాక్టర్ పద్మశ్రీ శేషయ్యను గౌరవిస్తారని, ఆయన శిష్యుడిగా తానెంతో గర్వపడతానని ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వీవీ రామ్‌కుమార్ అన్నారు. డాక్టర్ శేషయ్య జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో డాక్టర్ పద్మశ్రీ శేషయ్య జన్మదిన వేడుకలు అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. డాక్టర్ వీవీ రామ్‌కుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో వచ్చే షుగర్ వ్యాధిని జస్టేషనల్ డయాబెటిస్ అంటారని, దీనిపై అనేక పరిశోధనలు చేసి దానిని కనుక్కోవటానికి సులువైన పరీక్షను డాక్టర్ శేషయ్య కనిపెట్టినట్లు తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ డాక్టర్ సలహాతో ప్రతి మూడు నెలలకొకసారి షుగర్ వ్యాధి చెక్ చేసుకోవాలని సూచించారు. షుగర్ వల్ల తల్లికి, బిడ్డకు అనేక సమస్యలు రావచ్చని, బిడ్డ బరువు ఎక్కువగా పెరగటం, కాన్పు కష్టమవ్వటం, ఉమ్మనీరు ఎక్కువ అవ్వటం, శిశువులో అవయవ లోపం ఏర్పడటం వంటివి జరుగుతాయని వాటిని డాక్టర్ శేషయ్య సూచించిన విధంగా నేటి డాక్టర్లు చేస్తూ తల్లీబిడ్డల్ని కాపాడగలుగుతున్నారని అన్నారు.

ఏ పార్టీ అయితే యాదవులకు సముచిత స్థానం కల్పిస్తుందో ఆ పార్టీకి అండగా ఉంటాం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి శ్రీ ఫార్చ్యున్ గ్రాండ్ లో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ అధ్యక్షతన జరిగింది. బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ 175 అసెంబ్లీ స్థానాలలో 25 పార్లమెంటు స్థానాలలో కనీసం బీసీలకు 10 సీట్లు కూడా లేకపోవడం అనేది చాలా బాధాకరమన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఏ రాజకీయ పార్టీ అయితే ప్రాధాన్యత ఇస్తుందో ఆ పార్టీలకి అండదండలు ఉంటాయన్నారు. ప్రతి జిల్లాలో శ్రీకృష్ణ మందిరం ఏర్పాటు చేయాలని అలానే రాజధానిలో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవుల ఐక్యవేదికగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రతి జిల్లాలో శ్రీకృష్ణ మందిరం ఏర్పాటు చేయాలని అలానే రాజధానిలో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా యాద వులు ఐక్యవేదికగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో విద్యాపరంగా వెనుకబడిన పశువుల కాపరుల పిల్లల విద్యాభివృద్ధి కొరకు ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాల న్నారు. యాదవ్ కార్పొరేషన్‌కు 2000 కోట్లు కేటాయిం చాలని అమరావతి రాజధానిలో 20 ఎకరాల భూమిని యాదవుల వసతి కోసం ప్రభుత్వమే పవనాన్ని నిర్మించాలన్నారు. రాబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో 25 అసెంబ్లీ ఐదు పార్లమెంటు సీట్లు కేటాయించాలని మహాసభ తీర్మానించిందని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్సీ స్వామి యాదవ్, టిటిడి పాలకమండలి సభ్యులుమెరుసు నాగసత్య, అఖిల భారతీయ మహా సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్న రామచంద్ర యాదవ్,దానబోయిన సుందరరావు యాదవ్, రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర నాయకులు 20 జిల్లాల అధ్యక్షులు కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు. ఏలూరు జిల్లా కైకలూరుకి చెందిన బి ఎస్ ఆర్ యాదవ్‌ని అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షునిగా అలాగే తిరుపతి జిల్లాకి చెందిన చిట్టిబోయినశంకర్ యాదవ్‌ని యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆదాయం రూ.1.69కోట్లు

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాశివరాత్రి-2024 సందర్భంగా కోటప్ప కొండ త్రికోటేశ్వర స్వామివారి దేవస్థానం ఆదాయం వివరములు పూజటికెట్ల అమ్మకం ద్వారా రూ.54,99,638లు, ప్రసాదములు అమ్మకం ద్వారా రూ.35,92,950లు, అన్నదానం, ఇతర సేవలు, స్కీముల ద్వారా రూ.2,01, 776లు, హుండీలు ద్వారా రూ.70,53,863లు వెరశి మొత్తం రూ.1,63, 48,227లు వెండి 506 గ్రాములు, బంగారం 49 గ్రాములు వచ్చినదని కార్యనిర్వహణాధికారి జి. శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఉత్సవ అధికారి చంద్రకుమార్, ఉప కమిషనర్ వారి కార్యాల యం సూపరింటెండెంట్ శ్రీధర్ రెడ్డి, నరసరావుపేట దేవాదాయశాఖ పరిశీల కులు మంజూష, కెనరా బ్యాంక్, తంగేడుమల్లి వారు, దేవాదాయ శాఖ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ఈ నెల 11వ తేదీన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు పాల్గొన్నట్లు ఎంపీపీ మండల వైసీపీ కన్వీనర్ ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

సంక్షేమం పేరుతో సంక్షోభాన్ని సృష్టించారు

విశాలాంధ్ర-పెదకూరపాడు : సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం చేయకపోగా సంక్షోభాన్ని సృష్టించారని రాష్ట్ర బీసీ సెల్ నాయి బ్రాహ్మణ కార్యదర్శి మద్దిరాల గంగాధర్ ఒక ప్రకటనలో అన్నారు. వైసీపీ పరిపాలనలో నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం పేరుతో రూ.10 వేలు ఇవ్వటం ఎలా సంక్షేమం అవుతుందని ప్రశ్నించారు. దీనిపై వైసీపీలో ఉన్న ప్రజాప్రతినిధులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. నాయి బ్రాహ్మణులకు రాజకీయంగా ఆర్థికంగా ఆదుకుం టానన్నా సీఎం జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడం తిప్పారన్నారు.

స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణంలోని ఎన్జీఓ సెంటర్లో సావిత్రి బాయ్ పూలే 127వ వర్ధంతి సందర్భంగా బీసీ సంఘనాయకులు మంగళ పూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్న వర్గాల అభ్యున్న తికి కృషి చేసిన మహనీయురాలు అని అన్నారు. సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుగడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు గోవిందు, కుమ్మరి దస్తగిరి, కంటూ వెంకట రామయ్య, పిక్కిలి శివ, గొల్లపల్లి శివనాగరాజు, మల్లా వెంకటేశ్వర్లు, నర్రా కృష్ణ, ప్రత్తిపాటి హరే కృష్ణ, వై.శ్రీనివాస్ యాదవ్, ఆలా సుబ్బారావు, షేక్ వెల్లంకి బాబు, చావల వెంకటేశ్వర్లు, పిక్కల రత్తయ్య, పిల్లుట్ల ఆంజనేయులు, షేక్ చిన్న షరీఫ్, క్యాలిబర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-మాచర్ల: బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని 25వ వార్డులో జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, టీడీపీ పట్టణాధ్యక్షులు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం, జనసేన పార్టీలతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుబడింద న్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కరువయ్యాయన్నారు. ధరలు పెరిగి పేద మధ్యతరగతి కుటుంబాలకు జీవనం కష్టతరంగా మారిందన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, మెరుగైన పాలన కావాలంటే తెలుగు దేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వం రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం గెలుపుకు అందరు కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మంజుల అంజి, దొడ్డా చందు, అనిల్, పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకు యువ నేత డాక్టర్ కోడెల శివరాం నివాళి

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ పాతూరి వెంకాయమ్మ మరణం తీర్చలేనిదని యువ నేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పాతూరి వెంకయ్యమ్మ ఇటీవల మరణించారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం జరిగిన వెంకాయమ్మ దశదిన కార్యక్ర మంల్లో యువనేత డాక్టర్ కోడెల శివరాం పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు ఉన్నారు.

క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యనందించాలి

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక పట్టణ ంలో స్నేహ సంగీత నాట్య అకాడమీ ప్రిన్సి పాల్ పి ప్రతిమ సునీల్ ఆధ్వర్యంలో ఆది వారం విదేశాలలో మలేషియా శ్రీలంక దుబాయ్‌లలో నాట్య ప్రదర్శన చేసి పురస్కారాలు అందుకున్నటు వంటి పోలూరి మోక్ష శ్రీ లాస్య, కారుపల్లి హర్షినిలను అభినందించిన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ అధినేత్రి సేవాత త్పరులు గోనుగుంట్ల లీలావతి అభినందించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్‌ని కూడా శాలువాతో సత్కరించి పూలమా లతో అభినంది ంచారు. మానవ సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు పి వీ సురేష్ బాబు పాల్గొ న్నారు. ప్రతిభ సునీల్ మాట్లాడుతూ పిల్లల పేరెంట్స్ సహకారంతో వినుకొం డలో బ్రాంచి అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. లీలావతి మాట్లాడుతూ ఎంతో అనుభవంతో ప్రిన్సిపాల్ పిల్లల్ని నాట్యంతో పాటు క్రమశిక్షణ విలువ లతో కూడిన విద్యను అందిస్తున్నందుకు శివశక్తి ఫౌండేషన్ తరపున మనస్ఫూ ర్తిగా అభినందిస్తున్నానన్నారు. పీవీ సురేష్ బాబు మాట్లాడుతూ స్నేహ సంగీత నాట్య అకాడమీ వినుకొండలో కూడా నిర్వహించడం పిల్లల అదృష్టంగా భావిస్తున్నామని పిల్లలు భవిష్యత్తులో ప్రిన్సిపల్ ప్రతిమ సునీల్ నేతృత్వంలో చాలా గొప్ప వారిగా ఎదుగుతారని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

జగనన్న కాలనీలో మంచినీటి పైపులు లీకులు

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణం నిడుబ్రోలు జగనన్న కాలనీలో మంచినీటి పైపులు గత పది రోజుల నుంచి లీకు అవుతున్నాయి. దీంతో ఆ ప్రాంతం బురద మయంగా మారి మురుగు నీరు పైపుల ద్వారా వస్తున్నా యని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. మున్సి పల్ అధికారులకు ఫిర్యాదు చేసిన సమస్యను పరిష్కరిం చలేదని ఆదివారం కాలనీవాసులు మీడియాకు తెలిపారు. కలుషిత నీరు త్రాగి తీవ్ర ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

రైతుపక్షపాతి : గురవయ్య

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల

గురవయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఉద్యోగరీత్యా ఉపాధ్యా యులు అయినా నిరంతరం రైతు సమస్యలపై గురవయ్య అలుపెరగని పోరాటం చేశారని సి పి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి లో కమ్యూనిస్ట్ నాయకుడు నరిశెట్టి గురవయ్య ఆరవ వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అయన గురవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తెనపల్లి ప్రాంతంలో బలిజేపల్లి చెక్ డాం కొరకు గురవయ్య ఎంతో శ్రమించారన్నారు. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర స్థాయిలో వారి సమస్యలపై ప్రభుత్వంపై ఎన్నో ఉద్యమా లకు నాయకత్వం వహించారాన్నరు.రాష్ట్ర మంత్రి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీ నారాయణ గురవయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గుర వయ్య ధూళిపాళ్ల సహకార బ్యాంక్ ద్వారా ఎందరో రైతు లకు సహకారం అందించారన్నారు. రాష్ట్ర స్థాయిలో బ్యాంక్ ను ఉన్నత స్థితిలో నిలిపేందుకు గురవయ్య కృషి చేశారన్నారు. పేదల పక్షాన కమ్యూనిస్ట్‌గా సత్తెనపల్లి ప్రాంత ప్రజలు గురవయ్యను మరచిపోరన్నారు. గురవయ్యకు నివాళులర్పించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, సత్తెనపల్లి కార్యదర్శి ఇర్మియా, ఏఐటీయూసీ నాయకులు కంబాల శ్రీనివాస్ తోట పని రామతిరుపతిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్బురు మల్లి, చౌట శ్రీనివాసరావు, దివ్వెల శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి, న్యాయవాదులు కళ్లం విజయ భాస్కరరెడ్డి, గంగురి అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదంసెట్టి వేదాద్రి, జై భీమ్ పార్టీ అభ్యర్థి విజయకుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు గురవయ్య కుటుంబ సభ్యులు విమల, వేణుగోపాల్, తండవకృష్ణ, జయంతి పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్

విశాలాంధ్ర - చిలకలూరి పేట : ఈరోజు చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని వాణి రంగారావు విగ్రహం వద్ద చేశారు. చెరుకు పల్లి మాధురి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకు ందాం మనువాద మెజారిటీ వాదా రాజకీయాలను ప్రతిఘటిద్దాం అనే నినాదంతో స్లోగన్స్ ఇచ్చారు. మహిళా అనేక రంగాల్లో రాణిస్తూ ఉన్నా కూడా అనేకమంది మహిళల్లో చైతన్యం రావాలని, ఆర్థికంగా, సామాజి కంగా, రాజకీయంగా వెనక బడ్డ వాళ్ళు కూడా ఈ రోజున సామాజిక పరిస్థితులను అర్థం చేసుకొని అన్ని రంగాల్లో కూడా ముందుండి బయటకు వచ్చి స్వేచ్ఛ స్వతంత్రా లతో తమ వాయిస్‌ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు కోమలి, దేవి, యశోదమ్మ, వెంకటేశ్వరమ్మ ,దుర్గ, కీర్తి, ఏడుకొండలు, బాల అంకమ్మ, శేషమ్మ ,ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లుగా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాతుంది



విశాలాంధ్ర-వినుకొండ : ఈ ఐదేళ్లుగా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిందని. ఈ నియంత పాలన నుండి. రాష్ట్ర ప్రభుత్వాన్ని విముక్తి చేసేందుకే కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు టీడీపీ, జనసేన పార్టీలు కేంద్ర కూట మిలో కలవడం జరిగిందని, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో జీవి మాట్లాడుతూ ఏదైనా టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని మంచి పాలన అందించేందుకు. ప్రజల స్వేచ్ఛగా జీవించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింద న్నారు. అలాగే ఆనాడు రాష్ట్రపతిగా అబ్దుల్‌కలాం పేరును ప్రతిపాదించగా వాజ్పాయ్ హర్షం వ్యక్తం చేశారని. అలాగే దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు మంచి నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారని జీవీ గుర్తు చేశారు. 2014 లో కూడా కేంద్ర కూటమిలో కలిసి ఉన్న కారణంగా, రాష్ట్ర ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు. ప్రధానంగా ముస్లిం వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందని. దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, విదేశీ విద్యకు తోడ్పాటు. మక్కాకు ఏర్పాట్లు. అన్ని విధాలుగా ముస్లిం మైనార్టీలకు లాభం చేకూర్చడం జరిగిందని జీవి అన్నారు. కాగా ఈ ఐదేళ్లలో ఏ వర్గాలకు రుణాలు లేవని. జగన్మోహన్ రెడ్డి తన బాబాయి హత్య కేసును మభ్యపెడుతూ. నాలుగు లక్షల కోట్లు వివిధ రూపాల్లో ప్రజాధనాన్ని దండుకున్నా డని. రానున్న రోజుల్లో జగన్‌కు జైలు జీవితం తప్పదని జీవీ అన్నారు.టీడీపీ ఒక ఎంపీ సీటుతోపాటు, ఏడు అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకోబోతున్నదని జీవీ ఆంజనేయులు అన్నారు. పలువురు టీడీపీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

86 నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : ప్రతి నెలా ఆర్థికంగా వెనుక బడిన బ్రాహ్మణ కుటు ంబ ములను, వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆదుకొనే దిశలో భాగంగా ఆది వారం జి.వి. మాధవరావు ఆఫీస్ నందు 6 కుటుంబ ములకు బియ్యం నూతన వస్త్ర ములు బహుకరణ చేశారు. ఈ నెలలో దాతలు అయిన చింతల చెర్వు రాఘవేంద్రరావు, బొగ్గరం మార్కండేయ శర్మ, శేషమ్మ నాలుగు కుటుంబ ములకుమాది రాజు నాగేశ్వరరావు, తన భర్త దుర్గా ప్రసాద్ జ్ఞాపకార్ధం భార్య గాదె రాధిక, 15. మందికి చీరెలు బహుకరిం చడమైనది. భువనగిరి సుబ్రహ్మణ్యం, ఎం. వి.శర్మ, పి. నారాయణరావు, ఏ. వెంకటేశ్వరరావు, చింతల పూడి భద్రయ్య, ధూళిపాళ్ళ నాగేశ్వరావు, శ్రీశైల మల్లిఖార్జున శాస్త్రి, మతుకు మల్లి మురళి ధర్, సిరిపురపు రాధా క్రిష్ణ మూర్తి ,పో లూరి సుబ్బారావు, దారా రామమూర్తి, గాయత్రి స్కూల్ అధినేత, శ్రీ గాయత్రీ శర్మ హాజరయ్యారు.

డాక్టర్ నక్కా విజయరామరాజుకు డాక్టర్ పరుచూరి రాజారామ్ సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు : అభ్యుదయ రచయితల సంఘం నేత డాక్టర్ పరుచూరి రాజా రామ్ స్మారకార్థం అరసం గుంటూరు జిల్లా శాఖ 2024 సంవత్సరానికి ప్రసిద్ధ సాహితీ వేత్త డాక్టర్ నక్కా విజయరామరాజుకు అందజేస్తున్నట్లు అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేది సాయంత్రం 6.30 గంటలకు గుంటూరు డిస్ట్రిక్ట్ సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనేజేషన్ ప్రాంగణంలో అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షతన జరిగే సత్కారాన్ని రాజారామ్ కుమార్తె అజిత విజయరామ రాజుకు అందిస్తారన్నారు. రూ.10 వేల నగదు, జ్ఞాపిక, శాలువాను అందించి సత్కరిస్తారన్నారు. విజయరామ రాజు కథాసంపుటి 'సుబ్బమ్మ మెస్ ఇతర కథలు'ను అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ఆవిష్కరిస్తార న్నారు. గుంటూరు జిల్లా ఐలవరం గ్రామం లో 1959లో జన్మించిన విజయరామరాజు వైద్య వృత్తిలో స్థిరపడి నిజామాబాద్ జిల్లాలో నివాసముంటున్నారు. ఇప్పటికి 130కి పైగా కథా, 2 నవలలు వీరు రచిం చారన్నారు. వీరు రచించిన భట్టిప్రోలు కథలు, మా ఊరి కథలు, దేవతావస్త్రాలు సంపుటాలు ఎంతో ప్రసిద్ధి చెందాయని చెప్పారు.

పారదర్శక వ్యవస్థల సృష్టికర్త జగన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : పింఛన్లకు, సంక్షేమ పథకాలలో గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దోపిడీ నుంచి విముక్తి కల్పించేందుకే యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయం, వలంటీర్ల వంటి పారదర్శక వ్యవస్థలను సృష్టించారని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం మండల పరిధి లోని కందులవారిపాలెం గ్రామంలో జరిగిన రూ.40 లక్షల సచివాలయం, రూ.20.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి అంబటి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రజలను మోసం చేశాడని విమర్శిం చారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాడని గుర్తుచేశారు. ఎంతమంది కలిసొచ్చినా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాలేడని, వారందరూ కట్టకట్టుకు వచ్చినా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు. నన్ను, రోజాని, నానిని ఇంకొంతమందిని ఓడించానికే ప్రతిపక్షాలు లక్ష్యంగా చేసుకున్నాయన్నారు. అధికారం కోసం పదవులు మార్చే దుర్మార్గులు పోటీ చేస్తున్నారని, విధేయులు కావాలో విశ్వాసఘాతకులు కావాలో ప్రజలు తేల్చుకొని ఓట్లు వేసి వైసీపీని గెలిపించాలని కోరారు. తొలుత స్థానికులు భారీ ర్యాలీతో అంబటికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పోలీసు కవాతు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మాచర్ల రూరల్ సీఐ కె.సురేష్, విజయపురిసౌత్ ఎస్సై కె.వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని విజయపురిసౌత్, చింతల తండా గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. అనంతరం సీఐ కె.సురేష్ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికావద్దన్నారు. కుల, మత, పేద, ధనిక అనే తేడా లేకుండా ఓటు హక్కు అందరికీ సమానమని చెప్పారు. ఓటు అనే పవిత్ర ఆయుధాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బస్సులన్నీ సీఎం సిద్ధం సభకు వెళ్లడంతో తీవ్రమైన ఇక్కట్లలో ప్రయాణికులు

విశాలాంధ్ర-వినుకొండ : "ఎంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చినట్టు" ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిద్ధం సభ ఆర్టీసీ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేసింది. ఇప్పటివరకు జరిగిన నాలుగు సిద్ధం సభలకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులను వివిధ ప్రైవేట్ కళాశాలలు, స్కూళ్ల బస్సులను బలవంతంగా సిద్ధం సభకు తరలించడంతో ఆర్టీసీ డిపోలలో ప్రయాణికులు తీవ్రమైన ఇక్కట్లకు గురవుతున్నారు. పిల్లాపా పలతో, ముసలి ముతక ప్రయాణికులతో సుదూర గమ్యస్థానాలకు ప్రయాణించాలంటే సామాన్యు డికి ఆర్టీసీ బస్సులే దిక్కు..! రాష్ట్రంలో ఎక్కడైనా అధికార పార్టీ సభలు సమావేశాలు పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ ఆర్టీసీ బస్సులను ఆయాసభలకు తరలించటం పరిపాటిగా మారింది. ఇదే ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు శాపంగా మారింది. ఆదివారం ప్రకాశం జిల్లా మేదరమెట్లలో ఏర్పాటు చేసిన సిద్ధం మహాసభకు వినుకొండ పట్టడం నుండి 60 బస్సులను ఏర్పాటు చేశారు. ఉన్న కొద్దిపాటి బస్సులలో 60 బస్సులు సిద్ధం సభకు కేటాయించడంతో గ్రామీణ ప్రాంతాలకు, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. చంటి పిల్లల్ని వేసుకుని గంటల తరబడి ఆర్టీసీ డిపోలలో కూర్చున్న మహిళలు, అనారోగ్యంతో పట్టణ ప్రాంతాలలోని ఆసుపత్రులకు వెళదామంటే బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డిపోలోని బస్సులన్నీ సీఎం సిద్ధం మహాసభకు వెళ్లడం జరిగిందని సోమవారం తెల్లవారుజామున 5 గంటల వరకు బస్సులు ఉండవని ప్రయాణికులు గమనించి అందుబాటులో ఉన్న బస్సులు ఎక్కి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆర్టీసీ కంట్రోల్ రూమ్ లో అనౌన్స్ చేయడం కొసమెరుపు.

కన్నా ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షల శిబిరం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తనపల్లి పట్టణంలో ఎనిమిదో వార్డులో కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు కంబాల వెంకటేశ్వరరావు, పూజల వెంకట కోటయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీబాబు, లీగల్సెల్ నాయకులు దుగ్గినెని బాపయ్య చౌదరి, మాజీ కౌన్సిలర్ బలిజేపల్లి, సురేష్ 8వ వార్డు పార్టీ అధ్యక్షులు చిలక శ్యామ్, వార్డు ప్రధాన కార్యదర్శి గుజ్జులపూడి చంద్రకాంత్ వార్డులోని నాయకులు బొల్లా నాగరాజు, కోట చక్రవర్తి, స్టాండ్లీ, చింతపల్లి అజయ్, ఈ పరీక్షల కేంద్రాన్ని ఆర్ఎంపీ డాక్టర్ మామిడి వెంకటేశ్వరరావు, వీరాంజనేయ స్వామి, పర్యవేక్షణలో పట్టణంలో ఎనిమిదో శిబిరం నిర్వహించడం జరిగింది.

ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ఆత్మకూరు శ్రీశ్రీశ్రీ కాశీనాయన వృద్ధాశ్రమం వృద్ధులకు ఆదివారం వెలిదండి శ్రీనివాసరావు, గోపాలరావు, సుబ్బారావు, కోటేశ్వరరావులు అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రమైన దుర్గి గ్రామానికి చెందిన వెలిదండి చిన నాగయ్య, సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు.

సిద్ధం సభకు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-మాచర్ల: ప్రకాశం జిల్లా మేదరమెట్లలో జరిగే ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి సిద్ధం సభకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సోదరుడు పివిఆర్ మాట్లాడుతూ పేదల కోసం సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. రానున్న ఎన్నికల సమరంలో ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. సిద్ధం సభకు నియోజకవర్గం నుండి భారీగా కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్ళినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస శర్మ, మాచర్ల చిన్న ఏసోబు, బోయ రఘురామిరెడ్డి, తురకా కిషోర్, పోలా శ్రీనివాసరావు, తాడి వెంకటేశ్వర రెడ్డి, ఎర్రబోతుల శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, మేకపోతు రామాంజి రెడ్డి, గట్ల కోటిరెడ్డి, అల్లి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: సిద్ధం బహిరంగ సభకు గురజాల నియోజకవర్గం భారీగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నేతృత్వం లో గురజాల నియోజకవర్గం నుంచి సుమారు 40 వేల మంది వరకు వైసీపీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. ప్రతి గ్రామం నుంచి నాలుగు నుంచి ఐదు బస్సులు ఇతర వాహనా లలో బయలుదేరి వెళ్లారు. నియోజకవర్గంలోని గురజాల, దాచేపల్లి, మాచవరం, పిడుగురాళ్ల మండలాల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు.

సత్తెనపల్లి: సిద్ధం సభకు మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో వందలాది బస్సులలో కార్య కర్తలు బయలుదేరి వెళ్ళారు. ఆదివారం పట్టణంతో పాటు సత్తెనపల్లి, ముప్పాళ్ల, నకరికల్లు, రాజు పాలెం మండలాలనుంది వందలాది బస్సులలో వైసీపీ కార్యకర్తలు నాయకులు సిద్ధం సభకు వెళ్ళారు. భారీ సమీకరణలో అంబటి నియోజకవర్గాల నుండి జనసమీకరణ చేయటంలో సఫలం అయ్యారు.

రెంటచింతల: సిద్ధం సభకు మండల వ్యాప్తంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు ఉరిమే ఉత్సాహంతో బస్సులు, వివిధ వాహ నాల్లో భారీ స్థాయిలో ఆదివారం తరలి వెళ్లారు. మండలంలోని ప్రతిగ్రామం నుంచి సిద్ధం సభకు కేడర్ బయలుదేరేలా సమాయత్తం చేసేలా స్థానిక నాయ కులు బస్సులు ఏర్పాటు చేశారు. మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, పూజల రామయ్య, తుమ్మా ఇన్నారెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, మోర్తల ఉమా తదితర మండల వైసీపీ నేతలు జనసమీకరణ చేసి పార్టీ శ్రేణులతో కలిసి వెళ్ళి ఉత్సాహాన్నిచ్చారు.

శావల్యాపురం : శావల్యాపురం మండలం నుండి బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదర మెట్లలో జరుగుతున్న సిద్ధం సభకు మండలం లోని 15 గ్రామ పంచాయతీల నుండి భారీ సంఖ్యలో వైసీపీ నాయ కులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు వివిధ రకాల వాహ నాల్లో ఆది వారం తరలి వెళ్లారు. మండలంలోని వేల్పూరు గ్రామం నుండి ఎంపీపీ ముండ్ల మూరి సుహాసిని అనిల్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్యల గ్రామంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సభకు 20 బస్సులు, 10 కార్లలో సిద్ధం సభకు బయలుదేరి వెళ్లారు. సీఎం జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో అబివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలే మరోసారి జగన్‌ను సీఎం, బొల్లా బ్రహ్మనాయుడుని ఎమ్మెల్యే చేస్తాయన్నారు.

ఛత్రపతి శివాజీ 394 వ జయంతి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణంలో ని నాగార్జున నగర్ లోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి 394వ జయంతి సందర్భంగా బీసీ సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లా డుతూ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఈ పేరు వింటే హిందూ మతం పులకించిపోతుందని అన్నారు. మొఘలుల దాడుల నుంచి హిందూ మతాన్ని రక్షించిన ఘనత మరాఠా యోధుడు శివాజీ కి దక్కుతుందన్నారు.శివాజీ గురించి చరిత్ర కు తెలియని ఎన్నో నిజాలు దాగి ఉన్నాయన్నారు.తల్లి సంరక్షణలో బైరంఖాన్ శిక్షణలో రాటుదేలిన శివాజీ తన యుద్ధ తంత్రాలతో బీజపుర, గోల్కొండ సుల్తానులు, మొఘలులకు ముచ్చెమటలు పట్టిం చిన పోరాట యోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు గోవిందు,గుంజి విజయ్, కుమ్మరి దస్తగిరి, మంగళపూరి నాగేశ్వర రావు,కంటు బ్రహ్మం,చావల వెంకటేశ్వర్లు, ప్రత్తిపాటి హరే కృష్ణ, పులహరి బానోజి, షేక్ చిన్న షరీఫ్, పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నూరు: సావిత్రి బాయి పూలే 127 వర్ధంతి సంద ర్భంగా స్థానిక సీపీఐ కార్యాల యం ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సమితి సభ్యులు సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య గుంటూరు జిల్లా సమితి సభ్యురాలు అంగలకుదురు దుర్గ భవాని మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలేనన్నారు.కార్యక్రమంలో లక్ష్మి, షేక్ బేగం, విజయలక్ష్మి, చెంచులక్ష్మి, హసీనా, పాల్గొన్నారు.

తంగిరాళ్ల డ్యాం పేరుతో రైతులను మోసం చేసిన బొల్లా

విశాలాంధ్ర-నూజెండ్ల: తంగిరాల డాం పూర్తిచేసి వినుకొండ, నూజెండ్ల మండలాల్లో గ్రామాలకు సాగు త్రాగునీరు అందిస్తామని వాగ్దానం చేసిన మాట తప్పిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును గ్రామ పొలిమేరలోకి కూడా రానివ్వకుండా నిలిపియాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మోసపూరిత వాగ్దానాలను ఎండగట్టి ఆయన నిజస్వరూపాన్ని ప్రజలకు కళ్ళకు కట్టినట్టుగా చూపేందుకు ఆదివారం తంగిరాళ్ల గుండ్లకమ్మ స్పాట్ను రైతులు, ఆయా గ్రామాల ప్రజలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు బ్రహ్మనాయుడు తాము అధికారంలోకి రాగానే తంగిరాల డ్యాం నిర్మించి నూజెండ్ల మండలంలోని నాగిరెడ్డిపల్లి, ముత్యంజయపురం, తంగిరాళ్ల, లింగంపల్లి, చింతలచెరువు, వినుకొండ మండలం నీల గంగవరం, కొప్పుకొండ, దొండపాడు, నడిగడ్డ, శివాపురం, చీకటి గల పాలెం, రామిరెడ్డి పాలెం, పార్వతీపురం గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలో ని గ్రామాల్లో చివరి భూములు ఆయకట్టుకు సాగునీరు, శాశ్వతంగా త్రాగునీరు సమస్యను పరిష్కరిస్తామని ఇంటింటికి తిరిగి హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఐదేళ్లు గడిచిన తంగిరాళ్ల డ్యామ్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఎగువ ఫ్యాక్టరీలు ఉన్నాయని డ్యాం నిర్మిస్తే ఫ్యాక్టరీలు గ్రామాలు మునిగిపోతాయని చెప్తున్నా బ్రహ్మనాయుడు కి నాడు ఎన్నికలకు ముందు ఆ ఫ్యాక్టరీలు, గ్రామాలు కనపడలేదా అని ప్రశ్నించారు. సాధ్యం కాదని తెలిసిన రైతులను ప్రజలను మోసం చేయడానికి ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కట్టుకథలు చెప్పి మోసం చేశాడని ఆయా గ్రామాల రైతులకు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పల్నాడు ప్రాంతంలోని ప్రతి గ్రామానికి ఇంటింటికి త్రాగునీటి కుళాయిలు ఇచ్చి సాగర్ జలాలను అందించేందుకు టిడిపి హయాంలో వాటర్ గ్రిడ్ పథకం ద్వారా 640 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. దానిలో వినుకొండ నియోజకవర్గానికి 259 కోట్లు నిధులు విడుదల కాగా, పట్టణంలో శాశ్వత త్రాగునీటి పథకానికి 161 కోట్లు నిధులు తీసుకొచ్చామని చెప్పారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రివర్స్ టెండరింగ్ పేరుతో బిల్లులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లను తరిమి వేశారని అన్నారు. త్రాగునీటి పథకాలకు నిధులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వంతో పనులు చేయించలేని అసమర్థ ఎమ్మెల్యే రామినేటి సమస్యను పరిష్కరించానని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం అన్నారు. మండలంలో కొండలరాయుని పాలెం, ములకలూరారు, ఖమ్మంపాడు గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు వస్తే పనులు చేయటం చేతగాని అసమర్థుడు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అని విమర్శించారు. టీడీపీ జనసేన బీజేపీ సంయుక్తగా అధికారంలోకి రాగానే వినుకొండ నియో జకవర్గంలో త్రాగు సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మొదటిగా వరిక పాడిసెల, గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాల్లో చెక్ డ్యాంలు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, పల్నాడు వాటర్ గ్రిడ్, పట్టణ శాశ్వత త్రాగునీటి పథకాలు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఎల్ డిఏ చైర్మన్ లగడపాటి వెంకటరావు ,మండల పార్టీ ప్రెసిడెంట్ మీసాల మురళీ కృష్ణ యాదవ్, బచ్చు అంజిరెడ్డి, ముంద్రు సుబ్బారావు, వంకాయలపాటి పేరయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య, మాదినేని అంజనేయులు, రావుల మల్లేశ్వరరావు, బొట్ల అంజయ్య కొమ్మ శ్రీనివాస రావు పాలెపోగు బాల గురవయ్య,బత్తుల గోవిందరాజులు, ముత్తినేని ఏడు కొండలు, చల్లా ప్రసాదు, కర్లకుంట వెంకట నరసయ్య, వడ్లమూడి గాలయ్య, మెరుగు వెంకటరెడ్డి, శ్రీరామ్మూర్తి, కాకాని హరిబాబు, ఎరబిక్కి రామాంజనేయులు, రొడ్డ నాగిరెడ్డి , మండల టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.